సాక్షి
తిరుపతి
ఆదివారం । 25 । జూన్ । 2023



పథకాలు వివరిద్దాం!
వలంటీర్లు ప్రతి కుటుంబాన్నీ కలవాలి. సంక్షేమ పథకాలను వివరించాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. - 8లో



సబ్‌స్టేషన్ మెటీరియల్ చోరీ
సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపయోగించే మెటీరియల్‌ను ఎత్తుకెళ్లిన కేటుగాళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. - 8లో

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	35	26
చిత్తూరు	35	26
తిరుమల	31	22
గూడూరు	37	28
నగరి	37	27

న్యూస్‌రీల్

ముగిసిన అవగాహన శిబిరం

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి కేటీ రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 12 నుంచి 24వ తేదీ వరకు పాలిసెట్ కౌన్సెలింగ్ ముగించుకున్న అభ్యర్థులకు నిర్వహించిన అవగాహన శిబిరం శనివారం ముగిసింది. 13 రోజుల పాటు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన ఈ శిబిరంలో దాదాపు 150 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. కోర్సులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వివరించారు. తక్కువ సమయం, వ్యయంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు డిప్లొమో ద్వారా సాధ్యమని వివరించారు. త్వరలో నిర్వహించే వెబ్ ఆప్షన్లను ఏ విధంగా ఉపయోగించుకోవాలి, ఆయా కోర్సులు, కళాశాలలకు ఏ విధంగా ప్రాధాన్యత ఇవ్వాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి



ఈకేవైసీపై అవగాహన కల్పిస్తున్న ప్రసాద్‌రావు

గూడూరు రూరల్: భారత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పీఎం కిసాన్ 14వ విడత (ఏప్రిల్-జులై) లబ్ధి పొందాలంటే ఈనెల 30వ తేదీలోపు రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.ప్రసాద్‌రావు తెలిపారు. శనివారం మండలంలోని పోటుపాళెం రైతు భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయనే స్వయంగా రైతులకు పీఎం కిసాన్ ఈకేవైసీ చేశారు. ఏడీఏ పీ.ధనుంజయరెడ్డి, గూడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.గోపీనాయక్, వ్యవసాయాధికారి వీ.రమేష్, టెక్నికల్ ఏఓ చెంచురెడ్డి, వీఏఏ గాయత్రి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: భారత ప్రభుత్వం అందించే పద్మ అవార్డులు -2024 కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెట్విన్ సీఈఓ డాక్టర్ వీ.మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యరంగం, సామాజికసేవ, సైన్స్, ఇంజినీరింగ్, ప్రజావ్యవహారాలు, పౌరసేవలు, వృత్తి, పరిశ్రమ వంటి రంగాల్లో అత్యున్నతమైన ప్రతిభ కనబరిచిన వ్యక్తులు పద్మ అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రీయ పురస్కార పోర్టల్ httpr://-awardr.gov.in వెబ్‌సైట్‌లో దరకాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకోసం www.padmaawardr.gov.in వెబ్‌సైట్‌లో మొదటగా అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు www.padmaawardr.gov.in వెబ్‌సైట్ పరిశీలించాలని, అలాగే సెట్విన్ కార్యాలయం, అలిపిరి రోడ్డు, తిరుపతి, 0877-2286921ను సంప్రదించాలని కోరారు.

రిజిస్ట్రేషన్ ఉప జిల్లాల ఏర్పాటు

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజలకు సేవలను వేగవంతంగా అందజేసేందుకు నూతన రిజిస్ట్రేషన్ ఉప జిల్లాలను ఏర్పాటు చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ ఉత్తర్వుల మేరకు రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 5లో 1908 (యాక్ట్ నెంబర్ 16, 1908) ప్రకారం కొత్త రిజిస్ట్రేషన్ ఉప జిల్లాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల రిజిస్ట్రేషన్ అధికారిక పరిధిని ఉత్తర్వుల్లో సూచించారు. సచివాలయాలను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. తిరుపతి జిల్లా పరిధిలో ప్రస్తుత పాకాల సబ్ జిల్లా పరిధిలోని చింతపెంట, చిటిపిరాళ్ల సచివాలయాలు, పిచ్చాటూరు పరిధిలోని అగరం , వెంకటగిరి పరిధిలోని ఉప్పరపల్లి, చెలికంపాడు, సాలికాలనీ, పాపమాంబపురం, చిత్తూరు జిల్లా పరిధిలో చిత్తూరు రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలోని మరకాలకుప్పం, పత్రపల్లి, తెల్లరాళ్లపల్లి, యాదమరి, పలమనేరు పరిధిలోని చామనేరు, కుప్పం పరిధిలోని సోడిగానిపల్లి, నగరి పరిధిలోని తేరని, మిట్టపాళ్యం సచివాలయాలను ఉప జిల్లా కార్యాలయాలుగా గుర్తిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

కుట్రలు, కుతంత్రాలకు మారు పేరు చంద్రబాబు. వెన్నుపోటు రాజకీయాలు ఆయనకు వెన్నతోపెట్టిన విద్య. ప్రజలకు మంచి చేస్తే ఎన్నటికీ ఆయన ఓర్చుకోలేరు. ఎక్కడ తన పేరు మరుగున పడుతుందో నని కుట్ర రాజకీయాలకు తెర లేపుతారు. మంచిని చెడుగా.. చెడును మంచిగా నమ్మించే ప్రయత్నం చేస్తారు. ఇలాంటిదే ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పడమటి నియోజకవర్గాల్లో చోటుచేసుకుంది. తాను చేయలేని పని సీఎం వైఎస్ జగన్, మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం చేస్తోందని ఓర్చుకోలేకపోయారు. కరువును తరిమేలా.. చేపట్టిన మహా జలయజ్ఞాన్ని నీరుగార్చారు. సాగు–తాగునీరు పుష్కలంగా అందేలా నిర్మిస్తున్న మూడు ప్రాజెక్టులపై తన అనుచరులతో కేసులు వేయించి పనులు అడ్డుకున్నారు. దీనిపై స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

బాబు ద్రోహం.. తీరని దాహం

- పడమటి ప్రాంతాల్లో రూ.1,200 కోట్లతో మూడు భారీ ప్రాజెక్టులు
- 35 వేల ఎకరాలకు సాగు, 6 నియోజకవర్గాలకు తాగునీరే లక్ష్యం
- ఆయా ప్రాజెక్టులపై టీడీపీ విషప్రచారం
- హఠాత్తుగా ఆగిన ప్రాజెక్టుల నిర్మాణం
- విస్మయం వ్యక్తం చేస్తున్న స్థానిక జనం

పుంగనూరు నియోజకవర్గం, సోమల మండలంలో నిర్మిస్తున్న ఆవులపల్లె ప్రాజెక్టు



పుంగనూరు మండలం, నేతిగుట్లపల్లె వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టు



సాక్షి, చిత్తూరు/ పుంగనూరు: పుంగనూరుతోపాటు సమీప పడమటి నియోజకవర్గాల్లో చుక్క నీరు లేదు. దశాబ్దాల కాలం తాగు, సాగునీటి కోసం రైతాంగం పడని పాట్లు లేవు. నాడు జమీందారులు తవ్విన చెరువులపైనే ఆధారపడి జీవించాల్సిన పరిస్థితి. నదుల ఆధారం లేని ఈ ప్రాంతాలకు వందల మైళ్ల దూరంలోని కృష్ణమ్మ జలాలు తీసుకొచ్చి శాశ్వతంగా ప్రజల దాహంతోపాటు వేలాది ఎకరాలకు సాగునీరు అందించాలని మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి సంకల్పించారు. ఇదే విషయాన్ని నాడు ప్రజాసంకల్ప యాత్రలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వివరించారు. అధికారంలోకి రాగానే రూ.1,200 కోట్ల అంచనాలతో మూడు భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో ఓ ప్రాజెక్టు పూర్తవగా మరో రెండు ప్రాజెక్టుల పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి.

జలంపై బాబు గరళం

చిత్తూరు జిల్లా వాసిగా 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు పనిచేశారు. 9 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా కొనసాగారు. కానీ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పాన్ని కూడా పట్టించుకోలేదు. పడమటి ప్రాంతాల్లో శాశ్వత నీటి ప్రాజెక్టులు నెలకొల్పడానికి శ్రద్ధ చూపలేదు. కనీసం నాడు జమీందారులు తవ్వించిన చెరువుల్లో పూడికతీత పనులు కూడా చేయలేదు. నీరు–చెట్టు పథకం కింద జన్మభూమి కమిటీ సభ్యులు, పచ్చనేతలకు రూ.కోట్లు కుమ్మరించి జేబులు నింపే ప్రయత్నం చేశారు తప్ప జనానికి ఒరగబెట్టింది లేదు. ప్రస్తుతం తాను ముఖ్యమంత్రిగా చేయలేని శాశ్వత పనులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం చేయడాన్ని చంద్రబాబు జీర్ణించుకోలేకపోయారు. పచ్చనేతల ద్వారా



తంబళ్లపల్లె నియోజకవర్గం ముదివేడులో నిర్మిస్తున్న ప్రాజెక్టు

ముదివేడు ప్రాజెక్టు (తంబళ్లపల్లె)
అంచనా వ్యయం : రూ.250 కోట్లు
నిర్మాణం: ముదివేడు గ్రామ సమీపంలో 500 ఎకరాల విస్తీర్ణంలో
పరిధి: 3కి.మీ
నీటి నిల్వ సామర్థ్యం : 1.5 టీఎంసీలు
సాగునీరు : 10 వేల ఎకరాలు
తాగునీరు : తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాలకు
ప్రస్తుత ప్రాజెక్టు దశ : పనులు దాదాపు పూర్తి

ఆవులపల్లె ప్రాజెక్టు (పుంగనూరు)
అంచనా వ్యయం : రూ.600 కోట్లు
నిర్మాణం : సీతమ్మ చెరువు, సోమల మండలం, పుంగనూరు నియోజకవర్గం, 1,525.20 ఎకరాల విస్తీర్ణంలో..
పరిధి : 10 కి.మీ
నీటినిల్వ సామర్థ్యం: 3.5 టీఎంసీలు
సాగునీరు: 15 వేల ఎకరాలు
తాగునీరు : పుంగనూరు, పీలేరు, చంద్రగిరి
ప్రస్తుత ప్రాజెక్టు దశ : సగం పనులు పూర్తి

నేతిగుట్లపల్లె ప్రాజెక్టు (పుంగనూరు)
అంచనా వ్యయం : రూ.300 కోట్లు
నిర్మాణం: నేతిగుట్లపల్లె గ్రామం, పుంగనూరు మండలం, 827.23 ఎకరాల విస్తీర్ణంలో..
పరిధి : 6 కి.మీ
నీటి నిల్వ సామర్థ్యం : 1 టీఎంసీ
సాగునీరు: 10 వేల ఎకరాలు
తాగునీరు: పుంగనూరు, మదనపల్లె, పలమనేరు, కుప్పం
ప్రస్తుతం ప్రాజెక్టు దశ - నిర్మాణం పూర్తి

కుట్రలకు తెరదీసి గ్రీన్ ట్రిబ్యునల్‌లో తప్పుడు కేసులు వేయించారు. ఆపై ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు సాగకుండా స్టే వచ్చేలా కుట్రలకు తెరలేపారు. దీనిపై కుప్పంతోపాటు పలమనేరు, తంబళ్లపల్లె, పుంగనూరు, మదనపల్లె, పీలేరు ప్రజలు మండిపడుతున్నారు.

కరువు నేలపై ‘పెద్ద’మనసు!

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పడమటి ప్రాంతాల అభివృద్ధికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారు. బీడువారి..మోడుబారిన పొలాలను సస్యశ్యామలం చేయాలని సంకల్పించారు. ప్రజాసంకల్ప యాత్రలో నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సమస్యలు వివరించారు. పుంగనూరుతోపాటు చుట్టుపక్కల నియోజవర్గాల్లో ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రణాళిక రచించారు. తంబళ్లపల్లె, పుంగనూరులో రూ.1,200 కోట్ల వ్యయంతో.. 6.5 టీఎంసీల సామర్థ్యంతో మూడు ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

గండికోట నీరు కుప్పానికి

నూతనంగా నిర్మిస్తున్న ముదివేడు, నేతిగుట్లపల్లె, ఆవులపల్లె ప్రాజెక్టులకు హంద్రీ–నీవా నీటిని అనుసంధానం చేసేలా పనులు సాగుతున్నాయి. వీటితోపాటు పులివెందుల నియోజకవర్గంలోని గండికోట రిజర్వాయర్ నుంచి పైపులైన్ ద్వారా ఈ కొత్త ప్రాజెక్టులకు అనుసంధానం చేయనున్నారు. ఈ నీటిని తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు, పలమనేరు, కుప్పం వరకు తరలించాలని నిర్ణయించారు. దీనిద్వారా సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు, పడమటి నియోజకవర్గాల్లో ఇంటింటికీ తాగునీరు అందించాలని భావిస్తున్నారు.

కుప్పం ప్రజలకూ నీరందిస్తాం



30 ఏళ్లుగా ప్రభుత్వాలు పడమట నియోజకవర్గాలకు తాగునీరు అందించడంలో విఫలమయ్యాయి. కరువు నేలకు తాగునీరు, సాగు నీరు ఇవ్వాలని సీఎం జగన్ నిర్ణయించారు. జనం కోసం మూడు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాయి. వర్షపునీటితోపాటు హంద్రీ–నీవా, సుజల–స్రవంతి కాలువల ద్వారా నీటిని అనుసంధానం చేయాలని సంకల్పించాం. అలాగే, గండికోట రిజర్వాయర్ ద్వారా కృష్ణా జలాలు కూడా రిజర్వాయర్లకు అనుసంధానం చేసి చంద్రబాబు ఎమ్మెల్యేగా ఉన్న కుప్పానికి కూడా నీరు అందించేలా బృహత్తర ప్రణాళికలు రూపొందించాం. కానీ మంచి పనులు చంద్రబాబు ఎన్నటికీ సహించరు. తన అనుచరులతో కోర్టుల్లో తప్పుడు కేసులు దాఖలు చేయించి స్టేలు తెచ్చి పనులు అడ్డుకున్నారు. వాస్తవాలను సుప్రీంకోర్టుకు నివేదిస్తాం. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రాజెక్టులు నిర్మించి తీరుతాం.

– పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పర్యావరణ, అటవీశాఖ మంత్రి

నీటి ప్రాజెక్టుల్లోనూ రాజకీయమా?



రైతులకు మేలు చేసే ప్రాజెక్టుల నిర్మాణాన్ని టీడీపీ నాయకులు అడ్డుకోవడం తగదు. గతంలో నీటి సౌకర్యం లేక పంటల సాగుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోంది. వీటిని అడ్డుకోవడం టీడీపీ నాయకులకు తగదు

– సుబ్రహ్మణ్యంరెడ్డి, జోగివారిపల్లి, సదుం

ప్రాజెక్టులుంటే మూడు పంటలు సాగుచేస్తాం



కరువు కాటకాలతో నీరులేక పొలాలు బీటలు వారాయి. ఈ తరుణంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతిగుట్లపల్లె ప్రాజెక్టును అత్యంత వేగవంతంగా నిర్మించారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే మేము మూడు పంటలు పండించేందుకు వీలుంది. ఇలాంటి రిజర్వాయర్ల నిర్మాణాన్ని తెలుగుదేశం నాయకులు అడ్డుకోవడం బాధాకరం.

– రామకృష్ణారెడ్డి, రైతు, ఈడిగపల్లె, పుంగనూరు మండలం

చంద్రబాబు నీచబుద్ధితోనే..



పుంగనూరులో నీరు లేక చక్కెర ఫ్యాక్టరీ మూతపడింది. అభివృద్ధికి నీరు ఎంతో అవసరం. సీఎం జగనన్న ఆశీస్సులతో మూడు రిజర్వాయర్లు నిర్మించి 6.50 టీఎంసీల నీటిని నిల్వ చేసి పడమటి నియోజకవర్గాలకు సాగు–తాగునీరు అందించే కార్యక్రమం చేపట్టాం. చంద్రబాబునాయుడు నీచబుద్ధితో పనులు ఆపించారు. అవసరమైతే ప్రాజెక్టుల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ వారు ముందుకొస్తే ముఖ్యమంత్రితో చర్చించి పనులు వారికే కేటాయిస్తాం. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రాజెక్టుల నిర్మాణం చేసి తీరుతాం.

– పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎంపీ, రాజంపేట

సీపెట్ డిప్లొమో కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

తిరుపతి ఎడ్యుకేషన్: కేంద్ర ప్రభుత్వ అధీనంలో విజయవాడలో నడుస్తున్న సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్) సంస్థలో 2023–24లో జాబ్ ఓరియెంటెడ్ కోర్సులైన మూడేళ్ల డిప్లొమో, రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఆ విద్యాసంస్థ జేడీ డాక్టర్ చింతాశేఖర్ తెలిపారు. డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ టెక్నాలజీ (డీపీటీ), డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ మౌల్డ్ టెక్నాలజీ (డీపీఎంటీ) కోర్సులకు పదో తరగతి, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ ప్రాసెస్సింగ్స్ అండ్ టెస్టింగ్ (పీజీడీ–పీపీటీ) కోర్సుకు బీఎస్సీ విద్యార్హత కలిగి ఉండాలన్నారు. అర్హులైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయం కల్పిస్తుందని, అలాగే విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరుగా హాస్టల్ వసతి సదుపాయం ఉందని తెలిపారు. ఇదివరకే సీపెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించి ఫలితాలు వెల్లడించామని తెలిపారు. అయితే పదో తరగతి సప్లిమెంటరీ విద్యార్థుల విజ్ఞప్తి మేరకు అర్హత కలిగిన విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి, బీఎస్సీ విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు స్పాట్ అడ్మిషన్లు పొందాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు ఆర్.శ్రీనుని 63001 47965 నంబరులో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

కల్యాణం.. కమనీయం



రాపూరు: మండలంలోని పెంచలకోన క్షేత్రంలో శనివారం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి ఊంజల్ సేవ నేత్రపర్వంగా నిర్వహించారు.

కోలుకుంటున్న చిన్నారి కౌశిక్

తిరుపతి తుడా: తిరుమల కాలినడక మార్గంలో చిరుత దాడిలో గాయపడిన చిన్నారి కౌశిక్(3) క్రమంగా కోలుకుంటున్నాడని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు మూడు బృందాలుగా ప్రత్యేక పర్యవేక్షణలో 24 గంటల పాటు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారని తెలిపారు. వైద్యుల చికిత్సకు స్పందిస్తూ చిన్నారి క్రమంగా కోలుకుంటున్నాడని పేర్కొన్నారు.

ప్రవేశం, మార్గదర్శకత్వమే లక్ష్యం



మాట్లాడుతున్న డైరెక్టర్ కేఎస్‌సత్యనారాయణ



ఓపెన్ హౌస్‌కు హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

ఏర్పేడు: జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023 పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు ఐఐటీలో ప్రవేశం, మార్గదర్శకత్వం అందించడమే లక్ష్యమని ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కేఎస్ సత్యనారాయణ అన్నారు. శనివారం ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023 పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. డైరెక్టర్ మాట్లాడుతూ ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి వంద మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరైనట్లు చెప్పారు. ఐఐటీ తిరుపతి విజన్, మిషన్, పరిశోధన, ఆవిష్కరణలో వాటి విజయాలు, ప్రవేశ ప్రక్రియ, అర్హత ప్రమాణాలు, సీట్ల కేటాయింపు, ఫీజు, స్కాలర్‌షిప్ వివరాలపై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జ్ డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ బిజిలీ బాలక్రియాణన్ పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓగా ఆర్ఆర్.రెడ్డి

తిరుపతి తుడా : తిరుపతి డీఎంహెచ్‌ఓగా డాక్టర్ ఆర్ఆర్. రెడ్డి నియమితులయ్యారు. ఈయన రుయా ఆర్ఎంఓగా, టీటీడీ హెల్త్ ఆఫీసర్‌గా, హెల్త్ మినిస్టర్ విడుదల రజినీకి పర్సనల్ సెక్రటరీగా పనిచేశారు. ఈ క్రమంలో ఆయనను తిరుపతి జిల్లా డీఎంహెచ్‌ఓగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇక్కడ డీఎంహెచ్‌ఓగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీహరిని డిపార్ట్‌మెంట్‌లో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

మొదటి ఘాట్ రోడ్డులో కారు ప్రమాదం


కొండను ఢీకొని ఆగిన కారు

తిరుమల : తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో కారు అదుపుతప్పి కొండ గోడను ఢీకొన్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. తమిళనాడుకు చెందిన భక్తులు శ్రీవారి దర్శనార్థం కారులో తిరుమలకు వచ్చారు. దర్శనానంతరం కిందకు దిగుతుండగా మలుపులోని వినాయకస్వామి ఆలయం సమీపంలో కారు అదుపు తప్పి రక్షణగోడను దాటి కొండగోడను ఢీకొని ఆగిపోయింది. అయితే ఈ ప్రమాదంలో భక్తులు సురక్షితంగా బయటపడ్డారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఘాట్ రోడ్డు భద్రతా సిబ్బంది వాహనాన్ని పక్కకు తొలగించారు.

అలవిగాని హామీలతో కాంగ్రెస్ విజయం


ఆలయం వెలుపల గాలి జనార్దన్‌రెడ్డి

తిరుమల: అలవిగాని హామీలిచ్చి కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని ఎమ్మెల్యే గాలిజనార్దన్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. కళ్యాణ రాజ్య ప్రగతి పార్టీని ఎప్పటికీ ఏ పార్టీలోనూ విలీనం చేయమని స్పష్టం చేశారు. 2028లో అధికారం సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని విస్తరిస్తామన్నారు.

పథకాలు వివరిద్దాం..అర్హతలు పరిశీలిద్దాం!

- జిల్లాలో ఉద్యమంలా జగనన్న సురక్ష
- కలెక్టర్, జేసీ, అధికారులు సుడిగాలి పర్యటన


గోపాలకృష్ణాపురంలో లెక్కలు బోధిస్తున్న కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి


శ్రీకాళహస్తి పెద్ద మసీదు ప్రాంతంలో పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ

తిరుపతి అర్బన్: 'వలంటీర్లు, అధికారులు, సిబ్బంది ప్రతి కుటుంబాన్నీ కలవాలి. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను కుటుంబ సభ్యులకు వివరించాలి. వారు చెప్పే సమస్యలు తెలుసుకోవాలి. వాటి పరిష్కారానికి నివేదిక సిద్ధం చేసి అందించాలి' అని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యమంలా సాగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయనతోపాటు ఇతర జిల్లా అధికారులు శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మొదట కలెక్టర్ పుత్తూరు మండలం, గోపాలకృష్ణపురం ఎస్టీకాలనీ, వడమాలపేట మండలం, పాదిరేడు గ్రామం, రామచంద్రాపురం మండలంలోని దేసూరికండ్రిగ ఎస్సీ కాలనీ, తిరుపతి రూరల్ మండలం, అవిలాల గ్రామంలో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వేను పరిశీలించారు. కుటుంబ సభ్యులతో ఎలా మాట్లాడాలి, సమస్యలు ఎలా తెలుసుకోవాలో వలంటీర్లకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పలువురు గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. పాదిరేడు గ్రామంలోని 430 కుటుంబాలకు 11 మంది వలంటీర్లు జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నట్లు కలెక్టర్‌కు వివరించారు. అర్హత ఉన్న వారికి జూలై 1వ తేదీ నుంచి నిర్వహించే క్యాంపుల్లో సర్టిఫికెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కలెక్టర్‌తోపాటు ఎంపీడీఓ సీతారామయ్య, తహసీల్దార్ సుబ్రమణ్యం తదితరులున్నారు. అదేవిధంగా రామచంద్రాపుర మండలంలోని దేసూరికండ్రిగ ఎస్టీ కాలనీలో వలంటీర్ రోహిణి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఇంటింటికీ తెలియజేసే విధానాన్ని పరిశీలించి అభినందనలు తెలిపారు. డీఎల్‌డీఓ సుశీలాదేవి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రఫీ ఉన్నారు. అవిలాలలోనూ స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు.

ఆత్రుత వద్దు..

జేసీ డీకే బాలాజీ శ్రీకాళహస్తి పట్టణంలోని 17వ వార్డు పెద్ద మసీదు ప్రాంతంతో పాటు మండలంలోని కాపుగున్నేరి గ్రామం, తిరుపతి అర్బన్‌లో కమిషనర్ హరిత తోపాటు పలువురు అధికారులతో కలిసి పర్యటించారు. ఆత్రుత అవసరం లేదు, పథకాలను చెప్పండని వలంటీర్లకు వివరించారు. తిరుపతి పరిధిలో ఆర్డీఓ వీ.కనకనరసారెడ్డితోపాటు తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆర్డీఓ రామారావు, సూళ్లూరుపేట, గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు.

మా మంచి మా'స్టార్'

పుత్తూరు మండలం, గోపాలకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా క్లాస్‌రూమ్‌కు వెళ్లి విద్యార్థినులకు లెక్కలు చెప్పి మెప్పించారు. పలు ప్రశ్నలు సంధించి విద్యార్థినుల చేత సమాధానాలు రాబట్టారు. హాస్టల్‌లో వసతులపై ఆరాతీశారు.

సబ్‌స్టేషన్ సామగ్రి చోరీ

- రూ.1.33కోట్ల విలువైన మెటీరియల్ స్వాధీనం
- ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు


మీడియాతో మాట్లాడుతున్న డీఎస్పీ యశ్వంత్

తిరుచానూరు(చంద్రగిరి): సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపయోగించే రూ.1.33 కోట్ల విలువైన మెటీరియల్‌ను ఎత్తుకెళ్లిన కేటుగాళ్లను తిరుచానూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఐదు లారీలతో పాటు మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు శనివారం సాయంత్రం చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ విలేకరుల సమావేశంలో ఆ వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. తిరుచానూరు పోలీసు స్టేషన్ పరిధిలోని చెన్నయ్యగుంట సమీపంలో 132/32 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి 2019లో స్టెర్లింగ్ విల్సన్ అనే కంపెనీ టెండరు దక్కించుకుంది. 2021లో సబ్‌స్టేషన్ నిర్మాణానికి కావాల్సిన ఐరన్, కాపర్, అల్యూమినియంతో కూడిన సామగ్రిని నిల్వఉంచారు. అయితే సబ్‌స్టేషన్ నిర్మాణ దశలోనే కొన్ని సివిల్ కేసులు కోర్టులో నమోదు కావడంతో పనులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలో అదే కంపెనీలో సైట్ ఇంజినీరుగా పనిచేస్తున్న రామకోటిపురం, అవనిగడ్డ మండలం, కృష్ణా జిల్లాకు చెందిన నందూరి శివప్రసాద్, మరొక కంపెనీలో పనిచేస్తున్న నాగాయలంక గ్రామానికి చెందిన తలశిల నరేష్ మెటీరియల్ కాజేయాలని పథకం పన్నారు. ఈ క్రమంలో రేణిగుంట పాంచాలినగర్‌కు చెందిన జ్ఞానప్రకాష్ స్క్రాప్ దుకాణం నిర్వహిస్తుండడంతో అతనితో చేతులు కలిపారు. ఈనెల 16వ తేదీన సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలం వద్దకు వెళ్లి తాము కంపెనీ తరఫున సబ్‌కాంట్రాక్టర్లుగా చేస్తున్నామని వాచ్‌మన్‌ను నమ్మించి, నకిలీ పత్రాలను చూపించినట్లు తెలిసిందన్నారు. అనంతరం వాచ్‌మన్‌ను బెదిరించి 5 లారీల్లో సుమారు రూ.1.33కోట్ల విలులైన ఇనుము, రాగి, అల్యూమినియం సామగ్రిని చోరీచేసినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. దీనిపై సీఐ శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు ముమ్మరం చేసినట్టు వెల్లడించారు. ఈ క్రమంలో ఏర్పేడు మండలం, పంగూరు గ్రామంలోని ప్రవీణ్ పొలంలో మెటీరియల్ ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే రేణిగుంట సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. వారం రోజుల వ్యవధిలో మెటీరియల్‌ను రికవరీ చేసిన సీఐ శివప్రసాద్‌రెడ్డి, ఎస్‌ఐలు చిరంజీవి, జగన్నాథరెడ్డి, వెంకటసుబ్బయ్య బృందానికి డీఎస్పీ అభినందనలు తెలిపారు.



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.60,270
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,413

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.70,300
రిటైల్ వెండి గ్రాము	రూ.73.30

సాఫ్ట్‌వేర్ ఇంజినీరు హత్య కేసులో ముద్దాయి అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ యశ్వంత్

చంద్రగిరి(తిరుచానూరు): సాఫ్ట్‌వేర్ ఇంజినీరు హత్య కేసులో కీలక ముద్దాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం తిరుచానూరు పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ యశ్వంత్ వివరాలను వెల్లడించారు. వెదురుకుప్పం మండలం, బ్రాహ్మనపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు నాగరాజును ఏప్రిల్ 1వ తేదీ రాత్రి రామచంద్రాపురం మండలం, కురవకణం వద్ద హత్యచేసి కారులో సజీవదహనం చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి అదే నెల 6వ తేదీన హత్యకు కారకులైన రిపుంజయ, గోపీనాథ్‌రెడ్డి, రమేష్, కుమార్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ క్రమంలో ఏ–2 ముద్దాయి చాణక్యప్రతాప్ రెండున్నర నెలలపాటు పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్నాడు. ఈ మేరకు నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ హత్య కేసులో కీలక ముద్దాయి కోసం డీఐజీ, ఎస్పీ ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలను చేపట్టినట్టు వెల్లడించారు. రెండున్నర నెలలుగా నిందితుడు బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో తలదాచుకుంటూ వచ్చాడని, ఈ క్రమంలో శనివారం ఉదయం రామచంద్రాపురం సమీపంలోని రాయలచెరువు కట్టపై చాణక్య ప్రతాప్ ఉన్నట్లు సమాచారం రావడంతో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. చంద్రగిరి సీఐగా రాజశేఖర్ బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లో కీలక కేసులో ముద్దాయిని అరెస్ట్ చేయడంతో ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

AUTOMOBILES

VEHICLE FOR SALE

■ MuraliCars:I20-13,11,Swift-13,11,10,09, DIZAIR-10,Vista-12,11,10,EECO-12,11, ALTO-08,Boloro-12,IndigoCS-09,08, Maruti 800-08,05. 0877-2239079, 9849244563.

Education

■ 10th & ఇంటర్ - అక్టోబర్ / 23 (Fresh / Failed) Pass గ్యారంటీ - రీడా ఫీజు వారము, Govt. బోర్డ్ వారిచే పరీక్షలు - Oct 23 పై చదువులకు అన్ని ప్రమోషన్లకు అర్హత కల్గినవి. ఫోన్ : 94406 50496, 98851 92105

■ VEDA Educational Consultancy For All UG / PG / Ph.D Admissions in Universities / College, Edn Certificatas, Transeripts Career Guidance / Counseling, Job Opportunities, Etc. 93475 62708.

■ 10th / Inter Failed (Dont worry) Complete in Short Period and Join for Further Studies in 2023-2024, and Also complete Degree in Short Period, Pass Guarantee Guidence. Ph : 90599 10102

ADMISSIONS

■ 10th Pass/ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశము గల నర్సింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సు లందు అడ్మిషన్లు జరుగుచున్నవి. హాస్టల్ వసతి కలదు. ✆ 93477 62224.

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629

FREE COMPUTER EDUCATION

■ Regd by Govt of AP, ఫ్రీ కోర్సులు- DCA, MS-Office, DTP, PhotoShop, (LabFeeOnly)Paidకోర్సులు-PGDCA, Tally, C, C++, Java, Python, స్పోకెన్ ఇంగ్లీషు SSCT, భవానినగర్, TPT, 9440706077.

ONE SITTING

■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL

■ B.Sc Nursing, BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

■ హైదరాబాద్, రంగారెడ్డి, పటాన్ చెరువు పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: 9533363535, 6304058884

FLATS FOR SALE

■ Ready to Occupay తిరుపతి, S.V.అగ్రికల్చరల్ కాలేజి సమీపమున, పేరూరు గ్రామానికి దగ్గరలో రెరా మరియు తుడా అప్రూవల్ తో నిర్మించిన సిద్దార్థ అవెన్యూలో 3 BHK & 2 BHK ఫ్లాట్‌లు అమ్మకమునకు సిద్ధంగా కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 96524 30332, 97008 01226.

■ తిరుపతి అవిలాల ధనలక్ష్మి నగర్ నందు సాయి ఉదయగిరి అపార్ట్‌మెంట్ నందు 2 BHK (1507 Sqft), 3 BHK (1998 Sqft) ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 94938 59332.

HOUSE FOR SALE

■ తిరుపతి, దాసరి మఠం నందు 30 అంకణాలు తూర్పు ముఖం G+1 గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించవలసిన నెంబర్: ✆ 94917 70280.

■ 1800చ.అ. ఇండిపెండెంట్ హోమ్ ఫర్ సేల్, ప్రశాంత వాతావరణం @ స్వర్ణముఖి నగర్, చంద్రగిరి, Owner: ఫోన్ : 9176551201

LAND FOR SALE

■ కాజీపాళంలో ల్యాండ్ అమ్మకానికి కలదు, స్కూల్స్, కాలేజీస్, రిసార్ట్స్ ఇల్లు కట్టుకొనుటకు అనుకూలమైనది. సంప్రదించండి సెల్: 9000264773.

LEASE

■ **Land for Lease,** Opp.Guestline Hotel, Tirupati, Contact Cell: 89780 16742.

LEASE / RENT

■ తిరుపతి, అన్నారావుసర్కిల్, More సూపర్ మార్కెట్ ప్రక్కవీధిలో సుమారు 6000 Sqft గల గ్రౌండ్ +1stఫ్లోర్ బిల్డింగ్ లీజు లేదా రెంటుకు ఇవ్వబడును (ట్యూషన్స్‌కు,కోచింగ్ సెంటర్స్‌కు).✆ 7032434385, 9063952844.

■ 16900 Sft East Facing Site, 50 feet Wide Road, Tirupati can be Constructed upto 12000 Sft ware house as per your requirements. 9392085999, 9395390999.

PLOTS FOR SALE

■ 12-818, బుగ్గవీధి, రేణిగుంట రోడ్, Old MRO ఆఫీస్ వెనుక 100 అంకణాలు గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 79897 94698, 9618613163.

■ తిరుపతి జిల్లా, వెంకటగిరి టౌన్ ఆనుకొని సోమసానిగుంట అప్రూవల్ లేఅట్ నందు 100 అం.లు ప్లాట్ అమ్మకమునకు కలదు. (అం. 16,000), 9948249008, 8790773120.

■ తిరుపతి వకుళా మాత గుడి వెనుక భాగంలో ముందర 60 అ.ల రోడ్డు, లోపల 40 అ.ల రోడ్డుతో కూడిన వెంచర్‌లో ప్లాట్స్ అమ్మబడును. అం. 45,000 నుండి 50వేల వరకు. 9440270523.

■ తిరుపతి బైపాస్ నుండి 8 K.M దగ్గరలో R.C. పురం రోడ్డులో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దుర్గసముద్రం,C.రామాపురం ప్రాంతంలో రెడీ టు హౌస్ కన్స్ట్రక్షన్ మరియు మంచి పెట్టుబడికి అనువైన ప్లాట్లు మా వద్ద కలవు. 9705127231.

■ Jayanta Venture, Tuda approval Plot No.06, Kobaka Village, Near Yerpedu Sale, Contact Cell: 7742516193, 9182481432.

■ శ్రీకాళహస్తిPN.బైపాస్‌రోడ్డు, ఒటాస్పోలీస్ స్టేషన్ లూథరన్ చర్చి బాలికల గురుకుల పాఠశాల & E.T.C సమీపంలో ఖాన్నర్‌పేట కలంకారి ఆఫీసు ప్రక్కన డో.నెం.18/388 నెంబరు గల 90x35అ.ల ఖాళీ స్థలము అమ్మబడును. ✆ 9052894393.

■ గూడూరు, చిల్లకూరు బైపాస్ దగ్గర 18 అం॥ ప్లాటు 6,00,000/- మాత్రమే. లిమిటెడ్ ప్లాట్స్ కలవు. వసతులతో ముందు ఇల్లు కట్టుకునే వారికి 300 బస్తాల సిమెంటు ఉచితం. 86399 75344.

■ 6,75,000/-లకే **Plots, Naidupeta** నుండి Tirupathi కి వెళ్ళే Road కి దగ్గరగా TUDA Approved Plot కలవు. ఒక్క Dip ద్వారా 10,000 నుండి 2,00,000/- వరకు బహుమతి కలదు. Contact : 96666 16670.

■ **East, North & West Faced Residential Plots** (25 to 60 Ankanams, Rs. 70K per Ankanam) for Sale in Smart City Tirupathi. Just 250 Mtrs. to NH18A with 33ft Access Road. Ph:8187881879

SHOP FOR SALE

■ తిరుపతి K.T.రోడ్‌లో ఆంజనేయ స్వామి గుడికి ప్రక్కన సిటీ సెంటర్ నందు గ్రౌండ్‌ఫ్లోర్ 600 Sft షాపు అమ్మకమునకు కలదు. 79959 09950.

TOLET

■ Commercial Building for Rent (G+3 total 10,000 Sqft) at Raghavendra Nagar Main Road, Opp.SGS College, Tirupati, Suitable for School, Colleges, Offices, Godowns etc. ✆ 9398335194.

■ Commercial Property for Rent on 2nd Floor (2000 Sqft), Rent: 70,000 P.M has Basement Parking, Lift. above Van Hausen, Ameya Towers, Air Bypass Rd, New Balaji Colony, Tirupati, 9440266581.

■ 3 BHK Flat, E.Facing with Car paring for Rent at Sri Mahalaxmi Residency, Narayanapuram, behind Padmavathi Kalyanamandapam, Tirupati, 9182275510.

■ Two Bed Room Flats Available, Air Bypass Road, B-Block, Manohari Residency, Tirupati, Cell: 9441043476.

Services

■ బైబిల్‌గ్రంథంమానవాళికిఅందించినముక్తి - విముక్తి-రక్షణను మన భారతీయ సమాజానికి ఆమోదయోగ్యంగా ప్రేమతోఎప్పుడు,ఎందుకు ఎలాఅందించాలో తెలుసుకోవాలనుకుంటున్నారా! 9490608677.

కంప్యూటర్లు - ల్యాప్ టాప్స్

■ కొత్త కంప్యూటర్లు 1 సం. వారంటీతో. సెకండ్స్ కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ అమ్మబడును. 3 నెలల వారంటీతో పాతవి సర్వీసింగ్ చేయబడును. సెకండ్స్ ల్యాప్‌టాప్స్ కొనుకున్న వారికి బ్యాగ్, 1సం. యాంటీ వైరస్ ఫ్రీ.S.V.కంప్యూటర్స్, తిరుపతి, 8317509381.

OLDAGE HOME

■ KSRఓల్డ్ ఏజ్ హోం.నేనుK.S.రెడ్డి.రిటైర్డ్ రైల్వేస్ వారుబాధలోఉండు స్త్రీ/పురుషKSRకాంప్లెక్స్ లో రూమ్సుకు,భోజనంకు నెలకురూ.8000 కలదు. &A/c రూంలు కలవు, తిరుపతి, 9182307077.

BEAUTY CARE

BEAUTICIAN COURSES

■ ఉచిత డిప్లొమా గవర్నమెంట్ బ్యూటీషియన్ కోర్సులు నేర్పించబడును. ట్రైనింగ్ తర్వాత జాబ్ అవకాశం కలదు. సంప్ర: మేడిరోస్ బ్యూటీ పార్లర్, తిరుపతి,✆ 72072 88028.

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ Business Opportunity: Looking for Part/Full Time individuals interested to become Healthcare Business owners for a recognized Startup Company. For Appointments call Ramchandra Rao, ✆ 8970304567.

■ శ్రీ గాయత్రి మినీ గీజర్స్ (5 sec.లో వేడి నీళ్ళు) సేల్స్ చేయుటకు డీలర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం. సంప్ర. సెల్ : 98663 32323, 85506 92838.



HEALTH CARE

CARDIOLOGY

■ డా॥సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజి),ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెచికిత్స,2Dఇకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఐంటెన్సివ్‌కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధం చిన ఏ సమస్యకైనా సంప్ర.వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-208/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258188.

CHEST PHYSICIAN

■ డా॥ ఎస్.సుబ్బారావు, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర కేసులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.అలెర్జీ & చెస్ట్ హాస్పిటల్.రెడ్డి&రెడ్డి కాలని,కళ్యాణి జ్యువలరీ వీధి,తిరుపతి, 0877-2254208, 9441486168.

DIABETOLOGIST

■ డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, అత్యాధునిక ల్యాబొరేటరి, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటీస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

DIAGNOSTIC CENTER

■ మెడిచెక్‌డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజిలు,థైరాయిడ్, లివర్, కిడ్నీ,జ్వరాలకు హార్మోన్స్, విటమిన్స్, రక్త, మూత్రపరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఇకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలవు. 9666138962.

LAPAROSCOPIC SURGEON

■ డా. S.హరినాథరెడ్డి, M.S, FMAS., FAIS., సీనియర్ ల్యాపరోస్కోపిక్&జనరల్‌సర్జన్,ఎన్‌డోస్కోపిస్ట్ ,కడుపునొప్పులు,అపెండిక్స్,గాల్ బ్లాడర్ లో రాళ్ళు,హెర్నియా,హైడ్రోసిల్, థైరాయిడ్,రొమ్ముగడ్డలకు, గర్భాశయ & అండాశయ గడ్డలకు, డయాబెటిక్ ఫుట్ (పాదముల)సమస్య లన్నింటికి చికిత్స & ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

NEUROLOGIST

■ డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ,నడుము,కండరాలనొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీసెం, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

PHYSICIAN

■ డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., సీని యర్ ఫిజీషియన్ &షుగరు వ్యాధి నిపుణురాలు, జ్వరములు, డయాబెటిస్ (షుగర్), బి.పి, థైరాయిడ్, కాళ్ళవాపులు, దీర్ఘకాలిక వ్యాధులకు,గర్భిణీ స్త్రీలకు వచ్చు మెడికల్ వ్యాధులకు చూడబడును.హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Shaik Feroze Ahmed, S/o Ahmed Basha Shaik Resident of D.No.24-10/82, Gandhi Nagar, Punganur-517247 changed my name to Shaikh Feroze Ahamed S/o Shaikh Ahamed Basha, resident of D.No.24-10/83/A, Gandhi Nagar, Punganur Town & Mandal, Chittoor Dist.-517247 vide affidavit dated 21.06.2023 sworn before notary K.S.Nagaraj, B.A., LLB., Punganur-517247.

MARRIAGE SERVICE

MARRIAGE CONSULTANCY

■ రెడ్డి వివాహాలకు మంచి సర్వీస్ తో సకాలంలో మీకు తగిన మ్యాచ్ ని శ్రద్ధతో సెట్ చేసి మీ ఆఫీయ నేస్తం రెడ్డి మ్యారేజెస్, మొదటి రెండవ, అలస్య, ఎన్ఆర్ఐ మ్యారేజెస్, రిజిస్ట్రేషన్ కోసం వాట్సాప్ 6304826162

Wanted

■ అర్జెంటుగా ల్యాబ్ టెక్నీషియన్ (M), ANM / GNM (F) కావలెను. బయోడేటాతో సంప్రదించండి: నాగమ్మ హాస్పిటల్, భవానీ నగర్, తిరుపతి, 8790348027, 9440076030.

■ తిరుపతిలోని శ్రీనివాసా స్పేర్‌పార్ట్స్ షోరూమ్ నందు పనిచేయుటకు స్త్రీలు, 10th/ఇంటర్ అర్హత కలిగినవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 7032031232

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో Onrole Jobs కలవు. ఆకర్షనీయమైన జీతం. Qua: ఏదైనా డిగ్రీ. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. ✆ 9440351657

■ Wanted Hindi Teacher for Higher & English Teacher for Primary. Add: Karakambadi, Tirupati, Cell: 9100577855.

■ Wanted Teachers. Primary all Subjects 12K-15K, CBSE Curriculum Olympiad & IIT Maths 15K-30K, Spot Appointment, Reuputed Schools, Mangalam, Tirupati, 9392322270.

■ Wanted English Teacher for Primary Classes. BCM High School, Mangalam, Tirupati, Contact Cell: 9686920968.

■ తిరుచానూర్ రోడ్డులోని హోటల్‌లో పనిచేయుటకు డ్రైవర్స్, House Keeping & నర్సింగ్ కాలేజీలో B.Sc & M.Sc నర్సింగ్ ఫ్యాకల్టీ కావలెను. 7207288887, 7207275555.

■ శిశు వికాస్ యోజన ప్రాజెక్టు మరియు Tata కంపెనీ యందు పనిచేయుటకు Agents కావలెను. సంప్రదించండి సెల్: 9700426406, 9347424237.

■ Wanted Teachers for Higher PS, SS, Sanskrit, Computers & Primary Maths, Science, LKG to II Mother Teachers, PET, Calligraphy, Drawing. Chaitanya Bharathi High School, Tirupati. Cont: 9502005105.

■ తిరుమల, తిరుపతి నందు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు Attender, House Keeping Supervisor,House keeping Staff, Electricians అర్జెంటుగా కావలెను. 9000775715.

■ తిరుమలకువిద్యుత్‌బస్సులనునడుపుటకుడ్రైవర్లుకావలెను.Q:హెవీలైసెన్స్(18నెలలు)8thపాస్,ఆకర్షణీయమైనజీతం, తిరుపతి వారికి ప్రాధాన్యత. YasaswiServices,7396599952, 7396599954.

■ స్కూల్ వ్యాను/కారు డ్రైవరు కావలెను, ఆకర్షణీయమైన జీతం కలదు. ప్రతిభ స్కూల్, తిరుపతి, సంప్రదించండి సెల్: 9848751666, 7702461959.

■ తిరుపతిలోని బట్టల షోరూం నందు పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్, సె॥సూ॥వైజర్స్ & హౌస్ కీపింగ్ లేడీస్ కావలెను. అ॥10thP, శా॥14,000/ 12h+ESI+EPF. 9885285999, 9885125999

■ ప్రముఖ రాఖీ పరిశ్రమలో ప్యాకింగ్ చేయుటకు ఆడవారు & మగవారు, వంట మాస్టర్లు, డ్రైవర్లు , ఆఫీసు బాయ్స్, క్యాంటీన్ హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. ✆ 92980 11777, 81427 61777.

■ **HDFC / ICICI / Kotak / Axis** వంటి ప్రైవేటు బ్యాంకులలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు కలవు. Age: 40లోపు, జీతం: 21500/-. సంప్ర॥ 7842751688

■ Urgent Requirement, B.Sc Nursing, GNM, ANM, Inter, 10+,Care Takers (Male &Female) Ex & Freshers Salary:12k to 22k. Ph :70137 98645, 7670828890, SSK Home Health Care Agency, Tirupati

■ మా సంస్థను మీ జిల్లాలో అభివృద్ధి చేయుటకు మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారు కావలెను. Mega Group Manpower & Security. Cell : 70326 10589, 70831 25189.

■ **Wanted workshop Supervisor** and Mechanics interested candidates walk in. Sri Durga Motors, Tirupati -9059927027.

■ **Wanted Marketing Incharges.** Salary: 27k to 30k, 2.Marketing Vice Principal. Salary: 20k to 21k, 3.Marketing Executives Salary:12k, 4.Class incharges Salary: 13k to 14k. Qualification Any Degree. Experienced & Married persons preferable. Job Location : Tirupathi. Contact: 9248733375, 9248733377

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు కావలెను,ఆయా, వార్డ్ బాయ్స్,నర్సులు, వంటవారు, RMP Dr. Q:5th-Degree, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ. Hyd. ఫోన్ : 7995984445.

■ మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 85736 33520, 90596 33520.

■ చిత్తూరు శ్రీ సిటీ నందు పనిచేయుటకు Supervisors మరియు ITI ట్రైనీస్ కావలెను. మంచి సాలరీ మరియు ESI, PFతో పాటు ఉత్తమ ఎదుగుదల అవకాశములుగల వాతావరణంలో పనిచేయుటకు సంప్రదించగలరు. ఫోన్ : 9030143545, 7799955402

■ Wanted Primary (1 to V) Teachers and VI to X Class English, P.S, Social Teachers also, Mangalam, Tirupati, ✆ 9398081895.

■ ప్రకృతి ఐస్ ఫ్లో పనిచేయుటకు, లేడీ టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సివిల్ ఇంజనీర్స్, సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. సంప్ర: రామానుజ సర్కిల్, SBI U/s 2nd ఫ్లోర్, తిరుపతి. ✆ 9741163131, 9676329827

■ తిరుపతిలో Havells కంపెనీ డిస్ట్రిబ్యూషన్ ఆఫీస్ & మార్కెటింగ్‌లో పనిచేయుటకు ఉద్యోగులు కావలెను. అ:ఏదైనా డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం. 9642072669, 8501091111.

■ తిరుపతిలో Civil Construction Work's సూపర్‌వైజ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. Contact: SLV Constructions, Cell: 98484 64009.

■ చెన్నై అనురన్ సోప్స్, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077.

■ **Urgent Req. Franchisee** Executive(15K+Incentive), Franchisee Manager (22K) Trainer Optometrist (20K) Basix Academy - 97931 03000

■ **Wanted Teachers & Aya, Balu's Evergreen** School, LkG to VII (E.M) Lakshmi Nagar Colony,Renugunta Road. Tirupathi, Admissions are Open. ✆ 73884 45503

■ కొండవీడు ENT హాస్పిటల్స్ నందు ఆడియోలాజిస్ట్(B.Sc, M.Sc) కావలెను. అడ్రస్: నరసరావుపేట, పల్నాడు డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్స్: 9440758731, 7981546446

■ **Collection Exe Required at** Chittor, Pileru, Tirupati, Palamaneru, Madanapalli for Bank, Sal Upto 17K. Ph: 8639559066